# హాజరు రిజిస్టర్‌లో సంతకాలేవి?

## రెవెన్యూ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

**షాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** కార్యాలయాల్లో హాజరు రిజిస్టర్ ఉన్నది ఉద్యోగులు సంతకాలు చేసేందుకే కదా అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. నెల రోజులపాటు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు లేకపోవడం, సమయపాలన పాటించకపోవడం షాబాద్ తాహసిల్దార్ కార్యాలయ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం కార్యాలయంలోని హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యేకు సంతకాలు చేయకపోవడం కనిపించడంతో అసహనం వ్యక్తం చేస్తూ ఇకపై ఇలాంటి ఘటనలు జరగవద్దని సూచించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఆర్డీవోతో ఫోన్లో సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తాహసిల్దార్ కార్యాలయంలో హాజరు రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# కిక్కు లక్ దక్కిందోచ్

జిల్లానకేంద్రాల్లోన మద్యం లాటరీల కోలాహలం

కలెక్టర్ల సమక్షంలో డ్రా వీక్షించేందుకు భారీగా వచ్చిన దరఖాస్తుదారులు



వికారాబాద్ జిల్లాలో 1808 టెండర్లు
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 11 వేలకు పైగా ..
రంగారెడ్డి జిల్లాలో 8,536



డ్రాను వీక్షించటానికి వచ్చిన దరఖాస్తుదారులు





లాటరీ ద్వారా మద్యం దుకాణాలను ఎంపిక చేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** జిల్లాలో మద్యం లక్కీ దుకాణాల డ్రా ముగిసింది. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు డ్రా తీశారు. జిల్లా వ్యాప్తంగా 59 మద్యం షాపులకు గా ను 1808 మంది టెండర్లు రాగా.. ఇందులో వికారాబాద్ ఎక్సైజ్ సర్కిల్ నుంచి 12, తాండూర్ సర్కిల్ పరిధిలో 18, పరిగి సర్కిల్ పరిధిలో 15, కొడంగల్ సర్కల్ పరిధిలో 8, మోమినిపేట్ సర్కిల్ పరిధిలో 6 మద్యం షాపులకు టెండరు దరఖాస్తులు సంబంధిత అధికారులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన లక్కీ డ్రాలో లక్కీ పర్సన్‌లను ఎంపిక చేసి మద్యం దుకాణాలను కెటాయించినట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.విజయభాస్కర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నిరాశతో వెనుదిరిగిన దరఖాస్తుదారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కొత్త మద్యం షాపుల టెండర్ల డ్రా ఎంపిక ప్రక్రియ పూర్తి జరిగింది. సోమవారం మేడ్చల్ యూనిట్‌లోని 118 మద్యం షాపుల టెండర్లకు జిల్లా కలెక్టర్ మనుచౌదరి డ్రా లాటరీ పద్ధతిలో తీసి ఎంపిక చేసి మద్యం షాపులను ఖరారు చేశారు. అదే విధంగా మల్కాజ్‌గిరి యూనిట్‌లోని 88మద్యం షాపులకు జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా డ్రా తీసి మద్యం షాపులను ఎంపిక చేసి ఖరారు చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 11 వేలకు పైగా దరఖాస్తులు చేసుకోవటం, డ్రా తీసే కార్యక్రమానికి పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాల ఆధ్వర్యంలో ఆయా యూనిట్‌లలో మద్యం షాపుల (దరఖాస్తుదారుల) ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి యూనిట్‌ల సూపరిం టెండెంట్లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని ఫీర్జాదిగూడలో శ్రీపలనీ కన్వెన్షన్ హాల్‌లో మద్యం షాపుల డ్రా కార్యక్రమం విజయవంతంగా పూర్తి జరిగినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. అయితే మద్యం షాపుల డ్రా కార్యక్రమంలో పాల్గొన్న దరఖాస్తుదారులు డ్రాలో మద్యం షాపులు వచ్చిన వారు సంతోషంతో వెళ్లగా, దరఖాస్తులు చేసుకున్నా డ్రాలో మద్యం షాపులు రాని వారు అసంతృప్తితో తిరిగి వెళ్లటం జరిగింది. మేడ్చల్ యూనిట్‌లో 118మద్యం షాపులు ఉండగ, మల్కాజ్‌గిరి యూనిట్‌లో 88మద్యం షాపులు మాత్రమే ఉన్నప్పటికీ ఆ రెండు యూనిట్లలో సుమారు 11వేలకు పైగా ధరఖాస్తులు చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది డ్రాలో మద్యం షాపులు రాకపోవటంతో నిరాశతో వెళ్లారు. ఒకొక్కక్క ధరఖాస్తుకు రూ.3లక్షల రూపాయలు డిడి చలాన్ తీసి ధరఖాస్తు చేసుకున్న సంగతి విధితమే. మద్యం షాపులు డ్రాలో దక్కని వారు రూ.3లక్షల రూపాయల చొప్పున ప్రతి ధరఖాస్తుదారులు నష్టపోయినట్లు చెప్పవచ్చు.



మేడ్చల్ యూనిట్‌లో లాటరీ తీసిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న ఆబ్కారి శాఖ అధికారులు





మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియలో పాల్గొన్న రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి

### పారదర్శకంగా లాటరీ ఎంపిక : కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో మొత్తం మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ లాటరి పద్ధతి ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ హాల్ నందు సరూర్‌నగర్, శంషాబాద్ యూనిట్ల పరిధిలో మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సరూర్ నగర్ యూనిట్‌లో 138 షాపులకు లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు.

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శంషాబాద్ యూనిట్‌లో 111 షాపులకు లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి పారదర్శకతతో మద్యం దుకాణాల లాటరీ నిర్వహించామన్నారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలో మొత్తం 249 షాపులు ఉండగా, అందులో సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ కింద 138 మద్యం దుకాణాలకు సంబంధించి 7,845 దరఖాస్తులు వచ్చాయన్నారు. శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్ పరిధిలో 111 మద్యం దుకాణాలకు సంబంధించి 8,536 దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

జిల్లాలోని మద్యం షాపులను పారదర్శకంగా లాటరీ ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి ఉజ్వల రెడ్డి, శంషాబాద్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి కృష్ణప్రియ పర్యవేక్షణలో మద్యం దుకాణాల ఎంపిక జరిగింది.

# మున్సిపాల్టీల విలీనం వద్దు



ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### యధావిధిగా కొనసాగించాలి
### ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకుల వినతి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఉన్న మున్సిపాల్టీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయవద్దని, యధావిధిగా వాటిని మున్సిపాల్టీలుగానే కొనసాగించాలని జిల్లా బిఆం ెఎస్ నాయకులు ఎం.అనితలాలయ్యతో పాటు పలువురు నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి కోరారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.

కొంపల్లి, గుండ్లపోచం పల్లి, దుండిగల్, తూంకుంట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాల్టీలను యధావిధిగా మున్సిపాల్టీలుగా కొనసాగిస్తూ ఎన్నికలను నిర్వహించాలని, జిహెచ్ఎంసిలో మాత్రం జిల్లా లోని మున్సిపాల్టీలను విలీనం చేయవద్దని బిఆర్ ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు జె.నాగమణి, కావలి గణేశ్, బైరి ఈశ్వర్, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి ఎం.అనిత లాలయ్య, ఎఎంసి మాజీ చైర్మన్ యు.సత్య నారాయణ, మాజీ ప్రజా ప్రతినిధి జె.దేవరాజ్ పలువురు నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

అదే విధంగా జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై 138ధరఖాస్తులు అందినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. అయితే ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంపి డికె.అరుణకు వినతిపత్రం అందిస్తున్న కెడిపి,జెఏసి నాయకులు

# అప్పాయిపల్లిలోనే మెడికల్ కళాశాల

### ఏర్పాటుకు కృషి చేస్తా : ఆందోళనకారులకు ఎంపి డికె.అరుణ హామీ

**కొడంగల్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో మంజూరైన మెడికల్ కళాశాల,పాతకొడంగల్‌లో మంజూరైన సమీకృత గురుకులాలు ఆయా ప్రాంతాల్లోనే ఏర్పాటు జరిగేలా కృషి చేస్తానని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణ హామీ ఇచ్చారు. మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపుపై వస్తున్న పుకార్లతో గతకొన్ని రోజులుగా వివిధ రకాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న కెడిపి, మిగతా 3లో

## గ్రామసింహాలు
### పెద్దేముల్ మండలంలో ఎడాపెడా కాట్లు

# మింగేస్తున్నాయ్..

### రెండు రోజుల క్రితం నాగులపల్లిలో 10 మేక పిల్లలు మృత్యువాత

### తాజాగా కందనెల్లిలో 55 గొర్రె పిల్లలు బలి

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** వీధి కుక్కలు గ్రామాలలో దడ పుట్టిస్తున్నాయి. ఏ గ్రామంలో చూసిన కుక్కలు గుంపులు గుంపులుగా కనబడి హల్‌చల్ చేస్తున్నాయి. మూగజీవాలపై దాడులు చేస్తు హతమారుస్తున్నాయి. గత మూడు రోజల క్రితం పెద్దేముల్ మండలంలోని నాగులపల్లిలో 10 మేక పిల్లలను చంపేశాయి. ఆ సంఘటన మరువక ముందే సోమవారం కందనెల్లి గ్రామానికి చెందిన ఒగ్గు సాతప్పకు చెందిన 55 గొర్రె పిల్లలను హతమార్చాయి. ఒగ్గు సాతప్ప ఎప్పటి మాదిరిగానే గొర్రె పిల్లలను దొడ్డిలో ఉంచి మిగతా గొర్రెలను మేపడానికి పొలానికి వెళ్ళాడు. మిగతా 3లో



మృత్యువాత పడ్డ గొర్రె పిల్లలు

# ఎంసిహెచ్ ఆసుపత్రిలో బాలింత మృతి

### మృతురాలి బంధువుల ఆందోళన - వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ

**తాండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రసవం తరువాత బిడ్డకు ప్రాణం పోసిన ఓ బాలింత కొద్ది సేపటికే కన్ను మూసింది. ఆసుపత్రి వైద్యుల నిర్లక్షమే కారణమంటు కుటుంబీకులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన తాండూరు పట్టణంలోని మాతాశిశు ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం ఎన్నారం గ్రామానికి చెందిన రజిత రెండవ కాన్పు కోసం తాండూరులోని మాతాశిశు ఆసుపత్రిలో చేరింది. ఆదివారం రెండవ కాన్పులో పాపకు జన్మనిచ్చింది. ప్రసవం తరువాత రాత్రి రజితకు పిట్స్ రావడంతో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. బిడ్డకు జన్మనిచ్చిన తరువాత ఆరోగ్యంగా ఉన్న రజిత ఎలా చనిపోతుందంటు వైద్యులను నిలదీశారు. చికిత్సలో వైద్యుల నిర్లక్షం కారణంగానే రజిత మృతిచెందిందని కుటుంబీకులు ఆందోళనకు దిగారు. నిర్లక్షం వహించిన వైద్యులపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**షాద్‌నగర్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా చేయాలని ఉద్దేశంతో జూబ్లీహిల్స్ లోని సోమాజిగూడ డివిజన్లో మాజీ మంత్రి ఎమ్మె ల్యే సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆటోలో ప్ర యాణం చేసి ఆటో డ్రైవర్లను వారి యొక్క సమస్యలను మరియు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల బతుకు ఆగమైందని కిస్తీలు కూడా కట్టలేని పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ ఉన్నారని, ఇప్పటివరకు 161 మంది ఆటో మిగతా 3లో



ప్రచారంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

## కబ్జాదారుల ఆగడాలు

# భరించలేకపోతున్నాం

### ప్లాట్లు స్వాహా చేయటానికి కుట్రలు - అడ్డగిస్తే బెదిరింపులు, వేధింపులు - కలెక్టరేట్ వద్ద లియోనియా బాధితుల ధర్నా - చర్యలకు కృషి చేస్తా : ఎంపి ఈటల



ధర్నా చేస్తున్న బాధితులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** లియోనియా బాధితులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భూకబ్జాదారులను అరికట్టాలని, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డిజి సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద బొమ్మరాసిపేట్‌లోని లియోనియా బాధితులు సిపిఐ మద్దతుతో తమకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. లియోనియాలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారిని లోపలికి వెళ్లనివ్వటం లేదని, ప్లాట్లు కబ్జాలు చేయటానికి కుట్రలు పన్నుతూ బెదిరింపులకు, వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. లియోనియా రిసార్టు నిర్వాహకుల వల్ల రోడ్లు దారులు మూసుకుపోయాయని వారు వెళ్లనివ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రిసార్టు కోసం లీజుకు తీసుకున్న వాటికి కూడ రావాలసిన బకాయిలు ఇవ్వటం లేదని లియోనియా బాధితుల సంఘం కన్వీనర్ మర్రి వెంకటస్వామి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డిజి.సాయిలుగౌడ్, జిల్లా రైతు సంఘం నాయకులు రవికిరణ్‌రెడ్డి, ఇళ్లస్థలాల బాధితులు ప్రమోద్‌గౌడ్, విద్యాసంస్థల ప్రతినిధి ఆర్.ఎస్.చక్రవర్తి, పలువురు నాయకులు,బాధితులు పాల్గొన్నారు.



ఈటలకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

### సమస్యను పరిష్కరించటానికి కృషి : ఎంపి ఈటల రాజేందర్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద లియోనియా బాదితులు ధర్నా చేస్తున్నందున వారికి మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ విచ్చేసి మద్దతు తెలిపారు. బాధితులు ఎంపికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఒక ప్రజాప్రతినిధిగా ఈ సమస్యను పరిష్కరించటానికి నావంతుగా కృషి చేస్తానని బొమ్మరాసిపేట్ లియోనియా బాధితులకు తెలియజేశారు. ఈ ధర్నా సందర్భంగ కలెక్టరేట్ వద్ద భారీ ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.



శామీర్‌పేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్

# 3 మున్సిపాల్టీలకు రూ.45 కోట్లు

**శామీర్‌పేట, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మేడ్చల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మూడు కొత్త మున్సిపాల్టీలకు 45కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు ఇదీ హర్షణీయమని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ తెలిపారు. సోమవారం శామీర్‌పేట మండల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. దీనిలో భాగంగ మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాల్టీకి 15కోట్ల రూపాయలు, మూడుచింతలపల్లి మున్సిపాల్టీకి 15కోట్ల రూపాయలు, ఎల్లంపేట్ మున్సిపాల్టీకి 15కోట్ల రూపాయలు ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేయటం జరిగిందన్నారు. ఆయా మున్సిపాల్టీల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల మిగతా 3లో

# ప్రజావాణికి అధికారులు డుమ్మా

### అయోమయంలో దరఖాస్తుదారులు
### కలెక్టర్ కీలక ఆదేశాలూ బేఖాతరు

3



ఇద్దరు అధికారులతో ప్రజావాణి మొక్కుబడిగా సాగిన దృశ్యం

## ప్రమాదాలను నివారించాలంటూ ఏసిపికి వినతి



గోల్కొండ ఏసీపీ ఫయాజ్ కు వినతి పత్రం అందజేస్తున్న లంగర్ హౌస్ డివిజన్ బిజెపి నాయకులు.

**మెహిదీపట్నం అక్టోబర్ 27, ప్రభాతవార్త :** లంగర్ హౌస్ డివిజన్ రాందేవ్ గూడ ప్రధాన రహదారి ప్రమాదాలు నివారించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటూ గోల్కొండ ఏసిపి మహమ్మద్ ఫయాజ్ కు బిజెపి లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు దొమ్మటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాందేవ్ గూడ ప్రధాన రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురి కావడంతో పాటు మృత్యువాత చెందుతున్నారని వివరించారు. గత కొద్ది రోజుల క్రితం స్థానిక బస్తీవాసి రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొనడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ ప్రమాదాలపై గతంలో కూడా పలుమార్లు ఫిర్యాదులు చేయడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో బిజెపి నాయకులు పూర్ణచందర్ రావు, ఉదయ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, పాండు, అర్జున్, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, చిరంజీవి లు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించండి : కార్పొరేటర్ జితేందర్‌నాథ్

**అల్వాల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ డిసికి వినతి పత్రం అందించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ డిసి శ్రీనివాస్ రెడ్డిని కలిసి పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. డివిజన్‌లోని పలు ప్రాంతాలలో మౌలిక వసతులకు సంబంధించి సమగ్ర నివేదిక డిసికి ఇచ్చామని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు.

## శేరిలింగంపల్లిలో ఆకట్టుకున్న ఆర్ఎస్ఎస్ కవాతు



శేరిలింగంపల్లి పురవీధుల్లో కవాతు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

**శేరిలింగంపల్లి,,అక్టోబర్ 27 ప్రభాతవార్త** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి నగర స్వయం సేవకులు పథ సంచలన కార్యక్రమం వైభవంగా జరిగింది. సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చవెల్లి భాను ప్రకాశ్ ఈ స్ఫూర్తిదాయక,ఉత్సాహభరిత కవాతును ప్రారంభించారు. సైనిక కవాతులాగా మనోహరంగా పదసంచలన చేస్తే గుల్‌మోహర్‌పార్క్ నుంచి ప్రారంభమైన కవాతు ప్రశాంతినగర్, బాపునగర్, గోపినగర్,నెహ్రూనగర్,ఆదర్శనగర్ బస్తీల్లో సాగింది. ఈ సందర్భంగా భానుప్రకాశ్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించబడిందన్నారు.సంఘ్ స్వయం సేవకులు క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణ పొందుతున్నారు. సంఘం అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సమాజసేవా కార్యక్రమాలను చేస్తూ వస్తుందన్నారు. కన్యాకుమారి లోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తికేంద్రం,అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘ కృషివల్లనే నిర్మించబడ్డాయని అన్నారు. తిరుమల పవిత్రత ఏడు కొండలు కాకుండా రెండు కొండలకు పరిమితం చేయాలన్న ప్రతిపాదన, రామసేతు విధ్వంస ప్రతిపాదన సంఘ ఉద్యమాల వల్లనే ఆగిపోయాయన్నారు. సంఘ పనిని సమాజమంతా కలిసి వేగంగా ముందుకు తీసుకెళ్లి భారత దేశాన్ని తిరిగి విశ్వగురువు స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ విభాగ్ సహకార్యవాహ్ నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ పెండింగ్ పనులకు నిధులివ్వాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి.

**నార్సింగి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లోని అంబేద్కర్ భవన్ నిర్మాణపు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డిలు సోమవారం కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భవన్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరామని, ఆయన వెంటనే కమీషనర్‌కు ఫోన్ చేసి రూ.50.లక్షల నిధులు మంజూరు చేయాలని ఆదేశించారని, దీంతో కమీషనర్‌ను కలిశామని వివరించారు. మా వినతిపత్రంను అందుకున్న వెంటనే సానుకూలంగా స్పందించి రూ.50.లక్షల నిధులను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు జీవితాంతం ఋణపడి ఉంటామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ధన్నాడ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# మహంకాళీ ఆలయంలో కార్తీక దీపాల వెలుగులు



మహంకాళీ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా దీపాలు వెలిగించిన దృశ్యం.

**బేగంపేట అక్టోబరు 27,ప్రభాతవార్త**

కార్తీక మాసం సోమవారం సందర్భంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి దంపతులు కార్తీక దీపాలు వెలిగించారు.కార్తీక సోమవారం సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలి వచ్చారు.స్వామి వారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ ,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ల ఆధ్వర్యంలో పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసారు.స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు పూజల అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.ఈ సందర్భంగా మహిళలు,పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి కార్తీక దీపాలు వెలిగించారు.దీంతో ఆలయం మొత్తం దీపాల వెలుగులో ధగ ధగ లాడింది.అమ్మ వారి ఆలయాన్ని వివిధ రకాలైన విద్యుత్ దీపాలు,రంగు రంగుల పూలతో సుందరంగా ముస్తాబు చేసారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలి




బక్కి వెంకటయ్య,పాల్గొన్న డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పలువురు అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 27, ప్రభాతవార్త**

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో పూర్తి నిబద్దతతో బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు కృషి చేయాలి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ల్యాండ్ సర్వీస్ ప్రత్యేక నిధి, అట్రాసిటీస్ పైన సమీక్ష సమావేశం జరిగింది. మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,డిఆర్ఓ హరిప్రియలతో కలిసి ఆయన సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఏసిపిల వద్ద ఉన్న కేసుల వివరాలను,పురోగతి గురించి అడిగి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని కొన్ని ముఖ్యమైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని, విచారణదశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాధితులకు అందజేసే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుల విషయంలో రాష్ట్రంలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఈ విషయంలో అధికారులు పోలీసుల కృషి ప్రశంసనీయమని చైర్మన్ వెంకటయ్య అన్నారు. అలాగే తరువాత లబ్దిదారుల వివరాలను త్వరగా రూపొందించాలని సూచించారు. మానవసేవయే మాధవసేవ, సమాజమే దేవాలయం అని, పేద వాడే దేవుడని నేను అని కాకుండ మనమని నినాదంతోనే వ్యవస్థలో ముందుకు పోగలమని అన్నారు. దీనిలో అందరు కృషి, సహకారం అవసరమని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కేసులను పూర్తి నిబద్దతతో తమ విధులను నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు శ్యాంప్రకాశ్, ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ డవలప్‌మెంట్ అధికారి జి.వినోద్‌కుమార్,జిల్లా ఎస్టీ డవలప్‌మెంట్ అధికారి పద్మజా, పిడి ఎస్సీ కార్పొరేషన్ బాబు మోజెస్, జిఎండిఐసిడి వినయ్‌కుమార్, పిడి హౌజింగ్ రమణమూర్తి, ఏసిపిలు, ఇతరులు పాల్గొన్నారు.

# కబ్జాలపై జనం కన్నెర్ర

**తమ ప్రాంతాల్లో ఆక్రమణలు జరిగితే వెంటనే హైడ్రాకు ఫిర్యాదు**

**ఫోటోలు, వీడియోల రూపంలో ఉన్నతాధికారులకు చేరవేత**

**హైదరాద్, అక్టోబరు 27,ప్రభాతవార్త:**

కబ్జాలు జరుగుతుంటే నగర ప్రజలు చూస్తూ ఊరుకోవడం లేదు. నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. రహదారి బంద్ అయితే ఫోటోలు తీసి మరీ చూపిస్తున్నారు. చెరువుల్లో ఆక్రమణలు జరుగుతుంటే వీడియోలు తీసి పెడుతున్నారు. దశాబ్దాల నాటి సమస్యలకు గంటల్లో, రోజుల్లో పరిష్కారం చూపుతున్నారంటూ హైడ్రాకు కితాబిస్తున్నారు. ఇలా హైడ్రా ప్రజావాణికి సోమవారం 52 పిర్యాదులు అందాయి. శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామం పరిధిలోని సరసింహకుంట తూములు మూసేసి.. అలుగు ఎత్తు పెంచడం వల్ల ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ నీరు నిలిచి తమ పంట పొలాలు మునిగిపోయాయని ఆ గ్రామ ప్రజలు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వాస్తవంగా చెరువు ఎంత విస్తీర్ణంలో ఉందో అంతే నీరు నిండేలా చూసి తమ పొలాలను రక్షి ంచాలని కోరారు. చెరువు స్థాయికి మించి నిండడంతో ఆ నీరు ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ 15 వద్ద సర్వీసు రోడ్డును ముంచెత్తుతోందని.. దీంతో రాకపో కలకు ఇబ్బంది కలుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండలంలోని బీరంగూడలో ఉన్న శాంబుని కుంట కబ్జాలకు గురి అవుతోం దని స్థానికులు ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 756లో ఉన్న ఈ చెరువు వాస్తవ విస్తీర్ణం 22.11 ఎకరాలు కాగా.. ప్రస్తుతం ఆరేడు ఎకరాలకు పరిమితమైందని వాపోయారు. చెరువులో మట్టిపోసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని హైడ్రా చర్యలు తీసుకోకపోతే ఆ చెరువు కనుమరుగౌతుం దని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాగర్‌రోడ్డులో ఉన్న యశో దనగర్ కాలనీలో శివారు ఇంటి స్థలాల వారు రోడ్డును కలి పేసుకుని దారి లేకుండా చేస్తున్నారని యశోదనగర్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. మరో రోడ్డును ఆక్రమించేసి 107 గజాల ప్లాట్ స్థలంగా చూ పిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో లే ఔట్‌లోని రహదారులు దాటాలంటేనే కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని



ప్రజావాణి ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

# అనుమతులు లేకుండా అక్రమ షెడ్ల నిర్మాణం

**-నోటీసులతో సరిపెడుతున్న ఐలా అధికారులు**
**-ఫిర్యాదు చేస్తే నోటీసులతో కాలయాపన**
**-అధికారులు తీరుపై సర్వత్రా విమర్శలు**

**అత్తాపూర్ అక్టోబరు27,ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ ఇండస్ట్రీయల్ ఐలా పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్న క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాల్సిన ఐలా అధికారులు తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో అక్రమ నిర్మాణదారులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యథేచ్చగా నిర్మాణాలు సాగిస్తున్నారు.దింతో భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.అయినప్పటికి ఐలా అధికారులు నోటీసులు ఇవ్వడం వరకే పరిమితం కావడంపై అధికారుల తీరుపై స్థానికులను నుండి సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

**నోటిసులతో సరిపేడుతున్న ఐలా అధికారులు :** కాటేదాన్ ఇండస్ట్రీయల్ ఐలా పరిధిలో నిర్మాణదారులు అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్న అక్రమ షెడ్లపై పలువురు స్థానికులు ఐలా అధికారులకు ఫిర్యాదు చేస్తే నామమంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.దీంతో అక్రమ నిర్మాణాదారులు అధికారుల నోటీసులను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు సాగిస్తూ పనులు పూర్తి చేసుకుంటున్నారు.



చర్యలు తీసుకోకుండా ఐలా అధికారుల కాలయాపన

ఐలాలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఓ యజమాని నిర్మాణం సాగిస్తున్నాడు.సదరు యాజమానిపై పలువురు ఫిర్యాదు చేస్తే అధికారులు నోటీసులు ఇచ్చారు. నోటీసులను లేక చేయకుండా రెండు నెలలుగా యజమాని అక్రమ నిర్మాణ పనులు జోరుగా సాగిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన ఐలా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.నోటీసులతో కాలయాపన చేస్తూ సదరు నిర్మాణదారులకు అంతర్గతంగా సహకారం అందిస్తున్నారని స్థానికులు నుండి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.ఈ విషయంపై ఐలా అధికారులను సంప్రదించగా నోటీసులు ఇవ్వడం జరిగిందని ఎలాంటి పనులు జరగకుండా చర్యలు తీసుకుంటామని త్వరలోనే అక్రమ షెడ్లను కూల్చి వేస్తామని పేర్కొన్నారు.

## మతపరమైన విద్వేషాలను విధ్వంసం చేసే యూట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకోవాలి

**చిక్కడపల్లి అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** మతపరమైన విద్వేషాలను విధ్వంసం చేసే యూట్యూబ్ చానర్ల నియంత్రణపై జోక్యం చేసుకోవాలని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొనె సల్మాన్ రాజ్ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డికి విజ్ఞప్తి చేసారు. సోమవారం ఈ మేరకు రాష్ట్ర డీజీపీని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొనె సల్మాన్ రాజ్ డిజిపిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. యూట్యూబ్ ఛానెల్స్, మీడియా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మతపరమైన విభేదాలు అప్పుడప్పుడు మతపరమైన ఉద్రిక్తతలను రేకెత్తించే, శాంతికి ముప్పు కలిగించే మరియు వివిధ వర్గాల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే చర్చలను ప్రసారం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు.క్రైస్తవ మైనారిటీలపై దౌర్జన్యాలు మతపరమైన నిర్మాణాలను ధ్వంసం చేయడాన్ని అరికట్టాలని, హైదరాబాద్ పరిధిలోని ప్రార్థనా స్థలాలలో ట్రాఫిక్ పార్కింగ్ చలాన్లు. రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలో భక్తులు ఆర్థిక భారం లేకుండా తమ విశ్వాసాన్ని ఆచరించడానికి వీలుగా వాతావరణాన్ని కల్పించాలని, డిసెంబర్ 2025 లో రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో గృహ సందర్శన కరోల్స్, వీధి కరోల్స్, కార్నివాల్స్, క్రిస్మస్ సీజన్ కార్యక్రమాలను నిర్వహించడానికి అనుమతులు ఇవ్వడంతో పాటు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యనిర్వాహక సభ్యులు రెవరెండ్ పి. జయప్రకాశ్, రెవరెండ్ కె. డేనియల్, రెవరెండ్ టి. సోలమన్ రాజ్, కె. అహీనోమ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని వినతి పత్రాన్ని సమర్పిస్తున్న తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొనె సల్మాన్

## ప్రజాస్వామ్యానికి భాష్యం చెప్పిన యాగం నాటకం : డా. కె.వి.రమణాచారి

**రవీంద్రభారతి, అక్టోబరు 27 ప్రభాతవార్త :**



ప్రజాస్వామ్యానికి భాష్యం చెబుతూ ప్రతీ రాజకీయ నాయకుడికి ఉండవలసిన ముఖ్యలక్షణం నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై జీవించడమేనని చెప్పే సందేశాత్మక నాటకమే యాగం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలిపారు. డబ్బు సంపాదనలోపడి ప్రజలను మర్చిపోయి యాగాలను, సర్వేలను నమ్ముకుంటే ఆఖరికి పరాజితుడిగా మిగులుతాడని, ప్రజలకు దగ్గరైతేనే నాయకుడుగా భవిష్యత్తు ఉంటుందని ఈ నాటకం స్పష్టం చేసిందన్నారు. రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కళాంజలి, హైదరాబాద్ వారి సమర్పణలో శ్రీశైలమూర్తి రచన, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో యాగం నాటకం అద్బుతంగా ప్రదర్శింపబడింది. ముఖ్య పాత్రల్లో మోహినిగా డా. శ్రీజ సాదినేని, యుగంధర్‌గా శశిధర్ పరశురాంగా సుబ్బారావు, ప్రాణమిత్రగా అవినాష్, నేకేడ్‌రాజుగా తిరుమల, స్వామిగా కొల్లా రాధాకృష్ణలు నటించగా, సురభి నాగరాజు సందర్భానుసారంగా చక్కని సంగీతం సమకూర్చారు.

## హైడ్రా కాపాడిన స్థలానికి ఫెన్సింగ్ వేయాలని కమిషనర్‌కు వినతి

**నార్సింగి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని తిరుమలహిల్స్ కాలనీలో హైడ్రా సంరక్షించిన రూ.90.కోట్ల విలువైన 1054.చదరపు గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయాలని కోరుతూ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు అర్వపల్లి వంశీ బృందం హైడ్రా కమీషనర్ రంగనాథ్‌ను కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ అత్యంత ఖరీదైన స్థలంను హైడ్రా అధికారులు నిజాయితీతో వ్యవహరించి కాపాడారని వివరించారు. ఆ స్థలం మళ్లీ కబ్జాపాలు కాకుండా ఉండాలంటే దాని చుట్టూ ఫెన్సింగ్ వేసి, స్థానికుల ప్రయోజనార్థం వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలం, ఓపెన్ జిమ్, పార్కు సౌకర్యాలు కల్పించేందుకు హైడ్రా కమీషనర్ రంగనాథ్‌ను కోరామని వివరించారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంలో హైడ్రా అధికారులు చేస్తున్న కృషి అమోఘమని పేర్కొన్నారు. హైడ్రా ఏర్పడిన తరువాత వందల కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కబ్జా చెర నుంచి విడిపించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకు రావడం చాలా సంతోషంను కలిగిస్తుందన్నారు. చారిత్రక చెరువులు, నాలాలను కాపాడడం వలన వరద నీరు సులువుగా దిగువ ప్రాంతాలకు చేరి ముంపు సమస్య భారీగా తగ్గిపోయిందన్నారు. వరద ముప్పు తగ్గడంతో బాధి ప్రజలంతా హైడ్రా అధికారుల తీరును మెచ్చుకొంటున్నారని తెలిపారు. మా వినతిపత్రం అందుకున్న వెంటనే హైడ్రా కమీషనర్ రంగనాథ్ స్పందిస్తూ వెంటనే ఫెన్సింగ్ వేసే పనులు చేపట్టాలని, మరిన్ని ఆక్రమణలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఆ స్థలంను తాను స్వయంగా సందర్శిస్తానని హామీనిచ్చారని వంశీ వివరించారు. అనంతరం హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ను సత్కరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తిరుమలహిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.అవినాష్, ఉపాధ్యక్షుడు భరత్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావ్, గౌరవ సభ్యులు రంగాచారి తదితరులు ఉన్నారు.



మణికొండ తిరుమలహిల్స్ కాలనీలో హైడ్రా సంరక్షించిన 1054.చదరపు గజాల స్థలానికి ఫెన్సింగ్ వేయాలని కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ప్రతినిధుల బృందం

# ప్రజావాణికి అధికారులు డుమ్మా

**..ఖాతరు చేయని సంబంధిత అధికారులు**
**...గైర్హాజరైనా అధికారులపై చర్యలేవి !**
**....ఉన్నతాధికారులు దృష్టిసారించాలని డిమాండ్**

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్న వాటిని సంబంధిత అధికారులు ఖాతరు చేయడంలేదు. ప్రజావాణిని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారే తప్పా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆయా గ్రామాల ప్రజలుఆరోపిస్తున్నారు. ప్రజావాణికి సంబందిత అధికారులందరు హజరు కావాలన్న నిబంధలను పాటించడంలేదు. సోమవారం పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి యంపిడిఓ రతన్‌సింగ్, ఉపాధిహామి టిఏ విజయ్ మాత్రమే హజరయ్యారు. ప్రజావాణిని పకడ్బందిగా నిర్వహించిప్రజాసమస్యలను పరిష్కారించాలని ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పదేపదే చెబుతున్న సంబందిత అధికారులు నిర్లక్షం వహిస్తు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రజావాణి పట్ల ఖాతరు చేయని అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆయా సమస్యలపై ప్రజావాణిలో పిర్యాదు చేయడానికి తాము వచ్చిన సంబందిత అధికారులు లేకపోవడంతో నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారు.




ప్రజావాణికి వాజరైన అధికారులు

## ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా చదవొద్దు

**- మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ**




కార్యక్రమంలో మాట్లాడుతున్న జయప్రకాశ్ నారాయణ, చిత్రంలో జేడీ లక్ష్మీనారాయణ, బాలలత తదితరులున్నారు

**జూబ్లీహిల్స్, అక్టోబరు 27, ప్రభాతవార్తః** మన విద్యావ్యవస్థలో పునాదులు మరింత బలోపేతంగా ఉండాల్సిన అవరం ఉందని లోక్‌సత్తా వ్యవస్థాపకులు, మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ అన్నారు. లాయిడ్ గ్రూప్స్ ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆన మాట్లాడుతూ ర్యాంకులు ప్రధానం కాదని, కాన్సెప్ట్ అప్లికేషన్, ఆలోచనస్వతంత్రం ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా చాలా మంది విద్యార్థులు తమ జీవిత గమ్యాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. సమాజంలో విస్తృతమైన అవకాశాలున్నాయని, వాటిపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. మాజీ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్య మన భయాన్ని తొలగించేలా ఉండాలని,కాని అది భయాన్ని కల్పించి ఆత్మహత్యలకు కారణమవుతుందన్నారు. విద్య మన కాళ్ల మీద మనల్ని నిలబడేలా చేస్తుందన్నారు. సివిల్స్ అకాడమీ చైర్మన్ బాలలత మాట్లాడుతూ కాన్సెప్ట్, టెక్నాలజీ ఆధారిత విద్య ఎంతో అవసరమన్నారు. లాయిడ్స్ గ్రూపు సంస్థ సీఎండి విక్రమ్ నారాయణ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఇది ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విక్రమ్ అజయ్‌బాబు, విక్రమ్ సురేంద్ర, భీముని తిరుపతిరెడ్డి, కందిమళ్ల సాంబశివ రావు, ఆళ్ల గిరిబాబు, విజయ్‌భాస్కర్, మురళీ, పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్య, భారీ పరిశ్రమ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న సోషలిస్ట కూటమి నేతలు

**ముషీరాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ప్రైవేట్ హాస్పటల్స్, విద్యా, వైద్య, భారీ పరిశ్రమ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని సోషలిస్ట్ కూటమి జాతీయ కార్యదర్శి ఎల్.జైబాబు డిమాండ్ చేశారు.సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ చట్టంకై దేశ వ్యాప్త ఉద్యమం చేపడదామని పిలుపునిస్తూ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ప్రభుత్వ రంగం తగ్గిపోయి, ప్రైవట్ రంగం పెరిగిపోతున్న నేటి కాలంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలుచేయాల్సి అవసరం ఉందన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ ఇచ్చిన మాట ఏమయిందని ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న కోటీ 36 లక్షల మందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో తొలగించిన ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలో ప్రైవేట్ రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సినీపరిశ్రమ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఎన్.రాజు, డాక్టర్ శ్రీను, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, ప్రొఫెసర్, జాతీయ పొలిటికల్ జేఏసీ నేత వి.జి.ఆర్.నారగోణి, జైహింద్ పార్టీ జాతీయ అధ్యక్షులు దశరథరాంరెడ్డి, ఫజల్ ఖాన్, విజయ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌పై కత్తులతో దాడి

**బేగంపేట అక్టోబరు 27,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ మహంకాళీ పోలీసు స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి సమయంలో ఆటో డ్రైవర్ పై కత్తిపోట్లు కల కలం సృష్టించాయి.ఈ ఘటనలో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి.అనంతరం నిందితులు ఆటో తో పాటు సెల్‌ఫోన్ ను తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఈ ఘటనపై మహంకాళీ పోలీసుస్టేషన్ లో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.వివరాలిలా ఉన్నాయి.ఆదివారం రాత్రి ఖైరతాబాద్ ఎక్స్‌రోడ్డులో టీజీ 11టి 1715నెంబరు కల్గిన ఆటోను ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఖైరతాబాద్ ఎక్స్‌రోడ్డు నుంచి రాణిగంజ్ వెళ్లాలంటూ డ్రైవర్ ఘూన్సీరామ్‌ను అడిగారు. అంగీకరించిన ఆటో డ్రైవర్ వారిద్దరినీ ఆటోలో ఎక్కించుకున్నాడు.వారిని రాణిగంజ్ చౌరస్తాకు తీసుకుని వెళ్తున్న క్రమంలో ఆటో బాంబే హోటల్ సమీపంలోకి రాగానే ఆటోలోని గుర్తు తెలియని వ్యక్తులు డ్రైవర్ ఘూన్సీరామ్‌పై కత్తితో దాడిచేసారు.ఈ ఘటనలో అతనికి పక్కటెముకలలో గాయాలయ్యాయి.వెంటనే అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌తో పాటు ఆటోను తీసుకుని వారు అక్కడి నుంచి పరారయ్యారు.బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### జిహెచ్ఎంసి నైట్ షెల్టర్‌లో వ్యక్తి మృతి

**బేగంపేట అక్టోబరు 27,ప్రభాతవార్త :** బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ లో ఉన్న జీహెచ్ఎంసీ నైట్ షెల్టర్ లో ఉంటున్న ఓ వ్యక్తి అనా రోగ్య కారణాలతో మృతి చెందిన సంఘటన బేగంపేట పోలీసుస్టే షన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు వివరాలి లా ఉన్నాయి.బేగంపేట బాలంరాయికి చెందిన బి.శ్రీనివాస్(45) ఇంట్లో విబేధాల కారణంగా కొంతకాలం నుంచి ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ బ్రిడ్జి కింద ఉన్న జీహెచ్ఎంసీ నైట్ షెల్టర్ లో ఉంటున్నాడు.పగటి సమయంలో రోజువారీ పనులకు వెళ్లి రాత్రికి నైట్ షెల్టర్ లో నిద్రిస్తున్నాడు.ఈ నెల 25న సాయంత్రం గం 4.40లకు ఆయన ఆరోగ్యం ఏమీ బాగోలేక పోవడంతో పాటు సోదరుడు రాఘవేందర్ కు అక్కడి నైట్ షెల్టర్ సిబ్బంది సమాచారం ఇచ్చారు.దీంతో రాఘవేందర్ అక్కడికి చేరుకోగా అప్పటికే అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించారు.అయితే ఆస్పత్రికి వెళ్తున్న మార్గమధ్యంలోనే శ్రీనివాస్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.కాగా మృతుడికి భార్య ప్రియదర్శిని ,కుమారుడు వరుణ్ ఉన్నారు.మృతి వార్తను పోలీసులు వారికి తెలియజేసే ప్రయత్నం చేసినప్పటికీ వారి నుంచి స్పందన లేదు.సోదరుడు రాఘవేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### భవనం టెర్రస్ పై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య....

**బేగంపేట అక్టోబరు 27,ప్రభాతవార్త**

భవనం టెర్రస్ పై నుంచి దూకి ఎం ఎస్ జనరల్ సర్జన్ కోర్సు చదువుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట ప్రకాష్ నగర్ మహావీర్ ఫామ్ గ్రోవ్ అపార్ట్‌మెంట్‌లో నివసించే ఆర్.అనూప్ కుమార్ ఎలక్ట్రిసిటీ విభాగంలో ఏ డీ ఈ గా విధులు నిర్వర్తిస్తున్నారు.ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.వారిలో అభిరామ్ (26)సనత్‌నగర్ లోని ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో ఎంఎస్ జనరల్ సర్జన్ కోర్సు చదువుతుండగా కుమార్తె అంజలి బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుంది.అయితే అభిరామ్ ఈ నెల 25న ఉదయం గం 7లకు హాస్పిటల్ కు వెళ్లి మరుసటి రోజు ఉదయం గం 6.45నిలకు ఆటోలో ఇంటికి వచ్చాడు.ఇంటికి రావడంతోనే లిఫ్ట్‌లో నాలుగవ అంతస్తుకు వెళ్లి తన బ్యాగ్‌ను కింద పడేసి టెర్రస్‌పైకి ఎక్కి అక్కడి నుంచి కిందికి దూకాడు.ఈ ఘటనలో అతను తీవ్రంగా గాయపడ్డ అభిరామ్ అపస్మారక స్థితికి చేరుకోగా స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.అభిరామ్ ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు.తండ్రి అనూప్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైమరీ పాఠశాల అభివృద్ధి కోసం కృషి : కార్పొరేటర్

**మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబరు 27 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో అభివృద్ధి పనులలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణ కోసం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జ్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు త్రాగు నీరు,మరుగు దొడ్లు,ఇతర వసతులను అధికారులతో కలిసి పరిశీలించామని తెలిపారు.వీలైనంత త్వరగా స్పెషల్ ఫండ్ విడుదల చేయించి పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవహర్‌లాల్,ఉపాధ్యాయులు,మన్మోహన్ రెడ్డి,శ్రీ కాంత్ రెడ్డి,చిన్న సోమ గణేష్,శంకర్ రెడ్డి,జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



మైలార్‌దేవ్‌పల్లి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో ప్రహరీ గోడ నిర్మాణం కోసం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలిస్తున్న దృశ్యం


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల తరలింపును ఆపాలి

**కొడంగల్,అక్టోబరు 27,ప్రభాత వార్త:** మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల తరలింపును ఆపాలని కెడిపి,జేఏసీ కోకన్వీనర్ గంటి సురేష్‌కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్‌లు అన్నారు.సోమవారం కొడంగల్‌లోని మండల తహశీల్దారునరాంబాబును కలిసి కెడిపి,జేఏసీ అద్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల ఏర్పాటుతో అభివృద్ది జరుగుతుందని అనుకుంటే కొడంగల్ ఎమ్మెల్యే అయినా అభివృద్దికి నోచుకోవడం లేదన్నారు.మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలు ఇక్కడే ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలన్నారు.ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను ఇక్కడే ఏర్పాటు చేసి అదనంగా మరికొన్ని విద్యాసంస్దలను తీసుకువచ్చి ఎడ్యూకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు.ఈ ప్రాంతం అభివృద్ది చెందుతుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తే తరలింపుతో నిరాశేనే ఎదురైందన్నారు.ఈ కార్యక్రమంలో కెడిపి,జేఏసీ నాయకులు భీమ్‌రాజ్,వెంకట్రామ్‌రెడ్డి,మాసాని వెంకటయ్య,సూర్యానాయక్,శంకర్‌బాబు,శేఖర్,పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది

### మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

**కొత్తూరు, అక్టోబరు 27,ప్రభాత వార్త:** కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో సోమవారం ఎఐజి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత లివర్ ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, లివర్ ఫంక్షన్ టెస్టులు, అలాగే ఫైబ్రోస్కాన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. డాక్టర్ దువ్వుర్ నాగేశ్వరరావు రెడ్డి మరియు డాక్టర్ ఆనంద్ కులకర్ణి పర్యవేక్షణలో శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై, స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి. కాలానుగుణంగా హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చు అన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మాజీ సర్పంచ్ సత్తయ్య, కాట్నా రాజు, రవి నాయక్, దయానంద్ గుప్త, రాజు గౌడ్, మోడీ దర్శన్, పద్మరావు, మైలారం నరేందర్, మధుసూదన్ రెడ్డి, రవి గౌడ్, లింగం గౌడ్, అశోక్, వెంకటేష్, శివరాజ్, జగన్, కాట్నా శ్రీను, బోకుల రాజు, దశరథ్ నాయక్, రాములు గౌడ్, శ్రీరాములు, సుధాకర్, దయాల పండు, నరేందర్ రెడ్డి, చిర్రా రాజు, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పోచయ్య, మీసాల రమేశ్, రవి నాయక్, వినోద్, భాస్కర్, ప్రుధ్వి, విశాల్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .


వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ ఎంపిపి మధుసూధన్ రెడ్డి, వైద్యులు,గ్రామస్తులు

## పోలీసులు అందిస్తున్న సేవలు మరువలేనివి

### ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి


ఘట్‌కేసర్‌లో సైకిల్‌ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ బాలస్వామి, ఎస్ఐలు, విద్యార్థులు

**ఘట్‌కేసర్, అక్టోబరు 27,ప్రభాత వార్త:** విధినిర్వహణలో పోలీసులు అందిస్తున్న సేవలు మరువలేనివని ఘట్‌కేసర్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో సోమవారం పోలీసులు, విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా బస్‌టెర్మినల్ నుంచి పాత జాతీయరహదారి మీదుగా శివారెడ్డిగూడ వరకు సైకిల్ ర్యాలీ జరిపారు. పోలీసులు బ్యానర్లు ప్రదర్శిస్తూ అమరులైన పోలీసుల చిత్రపటాల ఫ్లెక్సీలతో ర్యాలీలో పాల్గొన్నారు. విధినిర్వహణలో ఎంతోమంది ఐపీఎస్ అధికారులు, వివిధ స్థాయిలో పనిచేసిన అధికారులు, సిబ్బంది నక్సలైట్లు, తీవ్రవాదులు, దొంగలు, సంఘ విద్రోహ శక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోయారని వారిని స్మరించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామితో పాటు ఎస్ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి, ఎ.శేఖర్, రాఘవేందర్, షేక్‌హీనా, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శంకరప్ప

## వరిధాన్యం సేకరణ వెంటనే ప్రారంభించాలి

**ఘట్‌కేసర్, అక్టోబరు 27,ప్రభాత వార్త:** ప్రభుత్వం రైతుల నుంచి వరిధాన్యం సేకరణ వెంటనే చేపట్టాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రైతు ఋణమాఫీ సాధన సమితి సభ్యులు సందర్శించారు. ఈసందర్బంగా రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అధికారులు ఆర్భాటంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ఇక్కడ రైతులు పండించిన వరిధాన్యం రాశులు అధికమై స్థల సమస్య ఏర్పడిందని సేకరణ ప్రారంభం కాకపోగా వర్షంతో ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, రైతు ఋణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు మందు వేయించాలి

**ఘట్‌కేసర్, అక్టోబరు 27,ప్రభాత వార్త:** పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు గాను మందు వేయించాలని మండల పశువైద్యాధికారిణి పద్మిని పశుపోషకులకు సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో సోమవారం ఆమె 15 ఆవులకు, 69 గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి కారణంగా పశువుల్లో ఎదుగుదల లోపిస్తుందని నివారణకు పశుపోషకులు మందు వేయించాలని ఆమె సూచించారు.


ఆవుకు గాలికుంటూ టీకా ఇస్తున్న పశువైద్యాధికారిణి పద్మిని

## భక్తిశ్రద్ధలతో సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన

**చిక్కడపల్లి ,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** చిక్కడపల్లి కోనసీమ ద్రావిడ సంఘం, లలిత కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో కార్తీకమాసోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యలసోమయాజుల ఈశ్వరశాస్త్రి, పార్వతి దంపతుల కుమారులచే సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన కార్యక్రమం, అదే విధంగా శివపార్వతుల కల్యాణ క్రతువును పేరి శివప్రసాద్, కవిత, వడ్లమాని శ్రీరామ సుబ్రహ్మణ్యం, రజని దంపతులచే నిర్వహించారు. సంఘం ప్రతినిధులు మూల త్రిమూర్తి, శైలజ, గంటి శ్రీధర్, గురు సూర్యనాగశ్రీ, డాక్టర్ నాగరాజా రావు, బాలమణి నిర్వహణలో పూజ ద్రవ్యాలతో దీపాలంకరణ కార్యక్రమం నేత్రపరవంగా సాగింది. కోనసీమ ద్రావిడ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలామణి, ఆధిభట్ల కామేశ్వర రావు, డిఎల్వి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి బండి శ్రీనివాస్, కళ్యాణి ,అనంత, నాగ రాజశ్రీ,, వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# శివ స్వామికి అభిషేకం, దీపారాధన





ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త: కార్తీకమాసం మొదటి సోమవారం శైవక్షేత్రాలలో భక్తుల రద్దీ నెలకొంది. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని పలు దేవాలయాల్లో భక్తులు పరమశివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఎదులాబాద్‌లోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్ కుటుంబసమేతంగా భక్తితో శివలింగానికి అభిషేకం చేశారు. ఎదులాబాద్‌లోని భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ప్రతిసోమవారం అన్నప్రసాద వితరణ చేస్తామని ధర్మకర్త శ్రీశైలం తెలిపారు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాం జనేయ-మల్లిఖార్జునస్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా అభిషేకం చేశారు. సాయంత్రం మహిళలు ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. శివలింగం ఆకారంలో వెలిగించిన దీపాలను అయ్యప్పస్వాములు ఆరాధించారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీవిశ్వేశ్వరగిరి క్షేత్రం, ఘట్‌కేసర్‌లోని హరిహరభవాని క్షేత్రంలో భక్తులు పూజలు జరిపారు. కార్తీకమాసంలలో శివారాధన చేయడం ద్వారా పుణ్యఫలం కల్గుతుందని అర్చకులు పేర్కొన్నారు.

## మహదేవుని ఆలయంలో కార్తీక దీపోత్సవం

**కొడంగల్,అక్టోబరు 27,ప్రభాత వార్త:** మహిళలు ఎంతో పవిత్రంగా కొలిచే కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు.కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా పట్టణంలోని శ్రీమహాదేవుని ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని భక్తిశ్రద్ధలతో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళల్లో ఆలయం చుట్టూ దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు.


ఆలయంలో కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

## శామీర్‌పేట పెద్ద చెరువులో ఛట్‌పూజలు చేసిన ఉత్తర భారతీయులు

**శామీర్‌పేట, అక్టోబరు 27, ప్రభాత వార్త:** శామీర్‌పేట పెద్ద చెరువులో ఉత్తర భారతీయులు ఛట్ పూజలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. సోమవారం శామీర్‌పేట పెద్ద చెరువులో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు దీపావళి తరువాత జరుపుకునే ఛట్‌పూజలను వారు ఘనంగా నిర్వహించారు.


శామీర్‌పేట పెద్ద చెరువులో ఛట్‌పూజలు చేసిన ఉత్తర భారతీయుల దృశ్యం

ఈ పెద్ద చెరువులో సంధ్యా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తర భారతీయులు మహిళలు,పురుషులు చెరువులో సాంప్రదాయం ప్రకారం స్నానాలు చేసి సంధ్యాహారతి నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మకు హారతులు, అర్చనలు చేసి నైవేద్యాలు సమర్పించారు. చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ ఏర్పాట్లు పర్యవేక్షించగ, అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు, శామీర్‌పేట పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. చెరువులో, అదే విధంగ కట్టమైసమ్మ దేవాలయంలోనూ పూజలు చేశారు. చెరువు ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది.

# బారిష్ పూజతో బస్వరాజ్‌కు బురిడి..

## ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి రూ,25లక్షలతో పరార్
## పూజల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్
## విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిసిపి కోటిరెడ్డి



విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి కోటిరెడ్డి

**దుండిగల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** బారిష్ పూజలు చేసి మీ డబ్బులను రెట్టింపు చేస్తామంటూ మాయమాటలు చెప్పి ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి డబ్బులతో పరారీ అవుతున్న ఓ ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి వెల్లడించారు. గండిమైసమ్మ చౌరస్తా మహవీర్ కాంప్లెక్స్‌లో నివాసం ఉండే బస్వరాజ్‌ను ఆశ్రయించిన ఓ ముఠా బారిష్ పూజ గురించి వివరించారు. పూజ చేయడం వలన మీ డబ్బులు అక్కడికక్కడే నాలుగింతలు అవుతాయంటూ ప్రలోభ పెట్టి తమ మాయలో పడేశారు. వారి మాటలను నమ్మిన బస్వరాజ్ పూజకు సరే అన్నారు. ఈక్రమంలో ఈనెల 18న 3:30గంటలకు ఆయన నివాసంలో పూజ మొదలవగానే పూజలో రూ,25లక్షల రూపాయలు పెట్టారు. పూజ అనంతరం మత్తుమందు కలిపిన ప్రసాదం ఇవ్వగా తీసుకున్న బస్వరాజ్ కుటుంబసభ్యులు స్పృహకోల్పోడంతో అక్కడ ఉన్న రూ,25లక్షలు తీసుకొని నిందితులు అక్కడి నుండి పరారైయ్యారు. మెలుకు వచ్చిన బాధితులు తాము మోసపోయామని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న చాలెంజింగ్‌గా తీసుకొని దర్యాప్తును వేగవంతం చేశారు. ఈక్రమంలో 26 గండిమైసమ్మ చౌరస్తాలో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులలో నిజామాబాద్‌కు చెందిన మహామ్మద్ ఇఫ్రాన్(44), కామారెడ్డికి చెందిన గుగులోత్ రవీందర్(40),కుత్బుల్లాపూర్‌కు చెందిన కవిరా సాయిబాబా(41) ఖైరతాబాద్‌కు చెందిన ఠాకూర్ మనోహర్‌సింగ్(39)లు ఉన్నారు. వారి వద్ద నుండి రూ,8లక్షల 50వేల నగదు, ఒక ఎయిర్‌గన్, ఒక కత్తిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు ఖయ్యూమ్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఏసిపి శంకర్‌రెడ్డి, సిసిఎస్ ఏసిపి నాగేశ్వర్‌రావు, దుండిగల్ సిఐ సతీష్, సిసిఎస్ సిఐ కిరణ్, సిబ్బందిని డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.

### మాయగాళ్లతో జాగ్రత్త...

అపరిచితులు, మాయగాళ్ళతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిపి సూచించారు. అత్యాశకు పోయి మాయగాళ్ళ మాటలకు లోనై మోసపోవద్దన్నారు. మీప్రాంతాల్లో ఎవరైనా అనుమానస్పదంగా సంచరించినట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## అక్కాచెల్లెళ్లను మింగిన ప్రమాదకర నీటిగుంత

### -అంకుశాపూర్‌లో అంత్యక్రియలు పూర్తి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ ప్రశాంత్‌నగర్‌లోని నీటి గుంత మృత్యుకుహారంగా మారింది. గతంలో ఈగుంతలో పడి పశువులు మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. ఆదివారం అంకుశాపూర్‌కు చెందిన కొండల మల్లేశ్ కుమార్తెలు హరిణి (16), గాయత్రీ (13)లు ప్రమాదవశాత్తు నీటి గుంతలో మునిగి చనిపోయారు. గుంత ఒడ్డున బండరాయిపై ఇద్దరి చెప్పులు ఉండటంతో గుంతలో గల్లంతైనట్లు గుర్తించి వారి శవాలను బయలకు తీశారు. ఆదివారం సాయంత్రం అక్కాచెల్లెళ్లు హరిణి, గాయత్రీలు అటుగా వెళ్లి నీటి గుంతలోకి దిగడంతో ఈత రాకపోగా గాయత్రీ మునిగిపోతుండగా హరిణి ఆమెను రక్షించే ప్రయత్నంలో నీటిలోకి జారి మృతిచెందినట్లు భావిస్తున్నారు. పోలీసులు కూడా ప్రమాదవశాత్తు నీటిగుంతలోకి జారి చనిపోయారని అంటున్నారు. మృతుల తండ్రి మల్లేశ్ తన కూతుళ్ల మృతిపై విచారణ జరపాలని చెప్పులు ఒడ్డు ఉన్నాయని, హరిణి స్వెట్టర్ బయట ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు గాంధీ ఆసుపత్రికి ఇద్దరి మృతదేహాలకు పోస్టుమార్టమ్ పూర్తి చేసిన అనంతరం సోమవారం వారి స్వగ్రామం అంకుశాపూర్‌కు తీసుకువచ్చి తమ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతిచెందిన హరిణి (16) ఎన్ఎఫ్‌సీనగర్‌లోని కేంద్రీయ విద్యాలయలో ఇంటర్ చదువుతుండగా గాయత్రీ (13) ఘట్‌కేసర్‌లోని హోలీఫెయిత్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నది. మల్లేశ్ ముగ్గురు పిల్లలు కాగా ఇద్దరు కుమార్తెలు, ఇక కుమారుడు యుగంధర్ ఉన్నారు. కుమారుడు యుగంధర్ తన చిన్న అక్క గాయత్రీతో పాటు ఘట్‌కేసర్‌లోని హోలీఫెయిత్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. కుటుంబంలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు నీటిలో మునిగి మృతిచెందడంతో ఆకుటుంబంలో విషాదం అలుముకుంది. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు చేరుకొని హరిణ, గాయత్రీల మృతదేహాలను చూసి విచారణ వ్యక్తం చేశారు. అనంతరం తండ్రి మల్లేశ్ తన కూతుళ్లకు కుటుంబ సభ్యులు, బంధువుల అశ్రునయనాల మధ్య అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.


నీటిగుంత వద్ద ఇద్దరి అక్కాచెల్లెళ్ల చెప్పులు (హరిణి, గాయత్రీ ఫైల్)

## కాంగ్రెస్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

### జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రాజధాని గడ్డమీద శంకరన్న అడుగుపెట్టిండు.. ఇంటింటి ప్రచారపు బాట పట్టిండు.. నేతలు వెంట రాగా.. కార్యకర్తలు కదం తొక్కగా.. ప్రజలందరూ స్వాగతించగా.. రాజు వెడలే.. అన్న రీతిలో ఇంటింటి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తనదైన శైలిలో కృషి మొదలుపెట్టారు. ఖైరతాబాద్ పరిధిలోని బూత్ నెంబర్ 247 లో కార్పొరేటర్ విజయలక్ష్మి మతో కలిసి ఈ ప్రచార కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ క్రమంలో షాద్ నగర్ నియోజకవర్గంలో నుంచి 100 మంది నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట నడిచారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకొని కాంగ్రెస్ కు విజయం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఇస్త్రీ షాపుల్లో ఇస్త్రీ చేయడం, హోటల్ వద్ద టీ చేయడం లాంటి ఆటవిడుపు కార్యక్రమాలతో సరదాగా తన ప్రచారాన్ని కొనసాగించారు. ఆయన వెంట భారీ ఎత్తున కదిలిన కాంగ్రెస్ గణం నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఇలాంటి విరామం లేకుండా ఉత్సాహంగా ఎమ్మెల్యే శంకర్ రాజధాని పురవీధుల గుండా తిరగడం విశేషం. కాంగ్రెస్ గెలుపు లాంచనమే: ఎమ్మెల్యే ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం లాంచనమేనని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూతుల వారీగా నాయకులు చిత్తశుద్ధితో పనిచేసి పార్టీకి ఊపునివ్వాలని, గెలుపు వైపు నడిపించాలని సూచించారు. స్థానికంగా నేతలకు, కార్యకర్తలకు కొన్ని సమస్యలు ఉంటాయని వాటిని ఇటీవలనే ఇక్కడ ఇన్చార్జిలు అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కృష్ణానగర్ ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రచారం నిమిత్తం వస్తారని, ఈ విషయంపై సీఎంతో తాను స్వయంగా మాట్లాడుతానని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులను అధిగమించి పార్టీ విజయం కోసం శ్రమించాలని సూచించారు.


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

## గ్రామసింహాలు మింగేస్తున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం సమయంలో శునకాలు దొడ్డిలో ప్రవేశించి 55 గొర్రె పిల్లలపై దాడులు చేయడంతో మృత్యువాతపడ్డాయి. సుమారు రూ. 2.50 లక్షల నష్టం వాటిల్లిందని తనకు ప్రభుత్వం ఆదుకోవాలని సాతప్ప విజ్ఞప్తి చేశాడు. ఆయా గ్రామాలలో కుక్కలు దాడులు చేస్తు మూగజీవాలను హతమారుస్తున్న పట్టించుకునేవారే లేరని బాధితులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సంబందిత అధికారులు, పాలకులు స్పందించి కిల్లర్ డాగ్స్‌ను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## అప్పాయిపల్లెలోనే మెడికల్ కళాశాల

(మొదటిపేజీ తరువాయి)

జేఏసీ నాయకులు బీజేపీ సీనియర్ నాయకులు పున్నంచంద్‌లాహోటీతో కలిసి సోమవారం మహబూబ్‌నగర్ ఎంపీ డికె.అరుణకు వినతిపత్రం అందజేశారు. అసలే విద్య, వైద్యం పరంగా కొడంగల్ చాలా వెనుకబడి ఉన్న క్రమంలో కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో మెడికల్ కళాశాల మంజూరీ కావడంతో ఎంతో ఆశపడ్డామని,అందులో భాగంగా జిల్లా అధికారులు సర్వేనెంబర్ 19లో 65 ఎకరాలు భూసేకరణ చేపట్టి నష్టపరిహారం తక్కువగా ఇచ్చినా మెడికల్ కళాశాల కోసం భూమి ఇవ్వడం జరిగిందని కెడిపి,జేఏసీ నాయకులు ఎంపీకి వివరించారు.అంతేగాక ఎంతో ఆర్భాటంగా మెడికల్ కళాశాల నిర్మాణానికి అధికారులు అట్టహసంగా శంకుస్దాపన చేసి పనులు ప్రారంబించడంతో ఎంతో సంబురపడ్డామని,తీరా మెడికల్ కళాశాల,వెటర్నరీ కళాశాలలతో పాటు పాతకొడంగల్‌లో సమీకృత గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తుండడంతో కొడంగల్ ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నట్లు ఎంపి దృష్టికి తీసుకువచ్చారు.కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన మెడికల్ కళాశాలను మారుమూల నప్రాంతాల్లో ఏర్పాటు చేయడం సరికాదని తెలిపారు.స్పందించిన అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాల,పాతకొడంగల్‌లో సమీకృత గురుకులాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.అంతేగాక మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలు కొడంగల్‌లోనే ఏర్పాటుపై వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్బంగా కెడిపి,జేఏసీ కోకన్వీనర్‌లు గంటి సురేష్‌కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,భీంరాజ్‌లతో పాటు అప్పాయిపల్లి రైతులు పకీరప్ప తదితరులున్నారు.

## ప్రజావాణికి (56) ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వరపరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (56) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ- 18, ఇతర శాఖలకు - 38, మొత్తం 56 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు మున్సిపాల్టీలకు రూ.45 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాలు, చెరువుల మరమ్మతులు, ఆయా గ్రామాల రోడ్ల లింక్ రోడ్లను కలపటానికి ఈ నిధులను వాడుకోవచ్చని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మున్సిపాల్టీలకు అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. వీటితో పాటు ప్రత్యేక నిధులు మంజూరుకు ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబును, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. రానున్న స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ సత్తాచాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ వెస్‌ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ముద్దం సంజీవరెడ్డి,వేణుగోపాల్‌రావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ను అదనపు కలెక్టర్ సుధీర్‌తో పాటు డిఆర్‌ఓ మంగీలాల్‌కు విన్నవిస్తూ ఫిర్యాదులు సమర్పించినట్లు పేర్కొన్నారు. అట్టి ఫిర్యాదుల ను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యల ను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్యలు, ఇతర సమస్యలపై సంబంధించి ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ జయసుధ, ఆర్డీవో వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్‌ఫోన్లు అందజేత



సెల్‌పోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పోయిన సెల్‌ఫోన్‌లను తిరిగి బాధితులకు ఎస్ఐ వేణుకుమార్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణుకుమార్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం 7 సెల్‌ఫోన్‌లు పోయాయని ఫిర్యాదు రాగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మిస్సింగ్ నమోదు చేశామని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా లోకేషన్ తెలుసుకొని వాటిని రికవర్ చేసి 7 సెలఫోన్‌లను ఫిర్యాదుదారులకు సోమవారం అందజేసినట్లు తెలిపారు. సెల్‌ఫోన్ పోయిన బాధితులు సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ఛట్ పూజ



మేడ్చల్ మున్సిపాలిటీలోని చెరువు వద్ద చట్ పూజ నిర్వహిస్తున్న ఉత్తర భారతీయులు

**మేడ్చల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** భారతదేశంలో అత్యంత పవిత్రమైన చట్ పూజను ఉత్తర భారతీయులు సోమవారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పలు చెరువుల వద్ద ఘనంగా నిర్వహించారు. దీపావళి పర్వదినం అనంతరం వారి ఆచారాల ఆధారంగా నిర్వహించే ఉత్తర భారతీయులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున జరుపుకున్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని చెరువుల వద్దకు వెళ్లి పూజలు జరిపారు. ప్రధానంగా మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి చెరువు వద్ద జన్ సేవ సంఘ్ ఆధ్వర్యంలో పూజకు ఏర్పాటు చేయడంతో అక్కడికి వందలాది మంది పూజకు వెళ్లారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే పువ్వులు, పండ్లు, చెరుకు గడలతో సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి సాయంత్రం వేళ సూర్య భగవానుడి ఆరాధన చేశారు. ఈ సందర్భంగా భజనలు చేసి ఉత్సాహభరితంగా వేడుకను జరుపుకున్నారు. అనంతరం గంగమ్మకు హారతి ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి చెరువు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు నారెడ్డి నందారెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్, జన్ సేవా సంఘ్ కన్వీయర్ శ్రీకాంత్ పాండే, సెంట్రల్ కమిటీ సభ్యుడు షేర్ ఖాన్ కపిరాజ్ సింగ్, మేడ్చల్ కన్వీయర్ రాజేష్ చౌదరి, సుజిత్ సింగ్, సంతోష్ పాండే, శేఖర్ జా, రాందియాన్, దాన్‌జీ చతుర్‌వాడి, కమిటీ సభ్యులు, ఉత్తర భారతీయులు తదితరులు పాల్గొన్నారు.



షాబాద్ లో హార్డ్వేర్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

## యువత స్వయం శక్తితో ఎదగాలి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**షాబాద్,అక్టోబరు 27, ప్రభాతవార్త:** యువత స్వయం శక్తితో ఎదిగి, పదిమందికి ఉపాధి కల్పించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో యూనూస్, మోహిజ్ నూతనంగా ఏర్పాటు చేసిన హార్డ్వేర్ దుకాణాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాబాద్ మండలం వ్యాపారానికి మంచి కేంద్రంగా ఏర్పడనుందన్నారు. యువత తనకు ఉన్న నైపుణ్యం, ఆసక్తి కలిగిన రంగాల్లో రాణించాలన్నారు. నేడు పోటీ ప్రపంచంలో ఉద్యోగం కన్నా వ్యాపారంలోనే డబ్బుతో పాటు పేరు ప్రఖ్యాతలు సంపాదించవచ్చని తెలిపారు. వినియోగదారులకు నాణ్యతతో పాటు చౌక ధరలతో వస్తువులు విక్రయించి, వారి మనసును చూరగొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపిటీసీలు తమ్మలి రవీందర్, అశోక్, నాయకులు మల్లారెడ్డి, రాహుల్ గుప్తా, కొద్దూస్, ఆగమయ్య, షబ్బీర్ అహ్మద్, ఇమ్రాన్, జంగయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యావంతులైన యువకులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి

సంకీర్తన రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ

**నందిగామ, అక్టోబరు 27, ప్రభాతవార్త:** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో సోమవారం సిడితండాకు చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు రాము నాయక్ ఏర్పాటు చేసిన సంకీర్తన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ నాగర్ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో విద్యావంతులైన యువకులు సమయాన్ని వృధా చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్నసపల్లి హన్మంత ,జాకారం ఆంజనేయులు,జింకల బసవైయ్య,తోట అవినాష్,తోట అశోక్,నవీన్,కిషన్ నాయక్,వడ్డే రాజు,వేమారెడ్డి,శివ చారి,సాగర్,శంకర్ నాయక్,జయరాం నాయక్,దేవేందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్,గణేష్ నాయక్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రంగాపూర్‌లో రియల్ ఎస్టేట్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వీర్లపల్లి యువ సైన్యం

ఇంటింటా ప్రచారంలో ఎంపిటిసి కొమ్ము కృష్ణ



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ

**నందిగామ, అక్టోబరు 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా సోమవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి వీరాభిమానీ నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలోఎర్రగారి రమేష్,సి.బాలరాజ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకమ్మగూడకు చంద్రశేఖర శివచార్య మహాస్వామి రాక

**నందిగామ, అక్టోబరు 27,ప్రభాత వార్త:** పవిత్ర కార్తీక మాసం పర్వదిన శుభ సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామి స్వరూపుడైన జగద్గురు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి మంగళవారం నందిగామ మండలం వెంకమ్మగూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ పూజల్లో హాజరవుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ధరూర్ సతీష్ పాటిల్ తెలిపారు. మహా స్వాములు బోధించే ధర్మ సందేశాన్ని విని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉంది విజయవంతం చేయాలని కోరారు.



కాశి జగద్గురు డాక్టర్ చంద్రశేఖర శివచార్య మహాస్వామి

(వార్త ప్రభావం )

# నీటి కష్టాలను తీర్చిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

### ... ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో గత పదిహేను రోజులుగా తాగడానికి నీళ్ళులేవు అనే కథనాన్ని వార్త పత్రికలో సోమవారం ప్రచురితం కావడంతో ఎమ్మెల్యే స్పందించారు. గాజీపూర్ వార్డు నెంబర్ 1 లో ఉన్న బోరు బావి కూరుకుపోవడంతో గత పదిహేను రోజులుగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. అందుకు నిరసనగా పాడైన బోరు బావి వద్ద గ్రామస్థులు ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. ఇట్టి సమస్యలను వార్త పత్రికలో ప్రచురితం కాగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు, స్పందించిన ఎమ్మెల్యే గాజీపూర్ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి సుశీల, స్థానిక నాయకులతో కలిసి కొత్త బోరు వేయించి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గాజీపూర్ వార్డు నెంబర్ 1లో బోరు బావి కూరుకుపోయినందున తాత్కాలికంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరాను చేసినట్లు యంపిడిఓ రతన్‌సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నసీర్,వీరప్ప, బంగారు నర్సిములు, ప్రకాష్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్న దృశ్యం



గాజీపూర్‌లో కొత్త బోరు వేస్తున్న దృశ్యం

# కోళ్ళ పంపిణీపై స్థానిక నాయకుల ఆగ్రహం

..స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వని ఏపిఎం !!
..ప్రభుత్వ పథకాలను నీరుగారుస్తున్న సంబంధిత అధికారులు
..ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఏపిఎంపై చర్యలు తీసుకోవాలి

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తున్న కొందరు సంబందిత అధికారుల వల్ల పథకాలు నీరుగారిపోతున్నాయి. ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించవలసిన కొందరు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తు ప్రభుత్వానికి తలవంపులు తెస్తున్నారు. పొదుపు సంఘాల మహిళలు అభివృద్ది చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ద్వారా పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలోని పొదుపు సంఘాల మహిళలకు ఐకేపి ద్వారా పెరటి కోళ్ళను పంపిణి చేసేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మంబాపూర్ గ్రామంలో ౯ మంది మహిళా సభ్యులకు 180 కోళ్ళను పంపిణి చేశారు. మిగతా సంఘాల మహిళలకు ఇట్టి విషయం తెలియదంటు మండిపడుతున్నారు. పెరటి కోళ్ళను పంపిణీ చేసే ముందు గ్రామాలలో ఉన్న అన్ని పొదుపు సంఘాల సభ్యులకు సీసీలు, విఓఏలు అవగాహన కల్పించవలసి ఉంటుంది. అదేమి పట్టించుకోకుండాతమకు నచ్చిన కొన్ని పొదుపు సంఘాల సభ్యులకు పెరటి కోళ్ళను పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయం స్థానిక నాయకులేవరికి సమాచారం లేకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తమకు సమాచారం లేకుండా కోళ్ళ పంపిణి ఏలా చేసారంటు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఐకేపి ఎపిఎంపై జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

## పొదుపు సంఘాల మహిళలకు కోళ్ళ పంపిణీ

..ఐకేపి ఎపిఎం డి,శివయ్య

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న పెరటి కోళ్ళతో పొదుపు సంఘాల మహిళలు జీవనోపాధిని పెంపొందించుకోవాలని ఐకేపి ఎపిఎండి,శివయ్య అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో పొదుపు సంఘాలలోని తొమ్మిది మంది మహిళా సభ్యులకు 180 పెరటి కోళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.శివయ్య మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు పెరటి కోళ్ళను పెంచి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పెరటి కోళ్ళపెంపకాన్ని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్దేముల్ మండలానికి పెరటి కోళ్ళ పెంపకంలో భాగంగా 20 పొదుపు సంఘాలకుగాను 2500 పెరటి కోళ్ళు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,సీసీలు, విఓఏలు పాల్గొన్నారు.



పెరటి కోళ్ళను పంపిణి చేస్తున్న ఏపిఎం

## గవాయిపై దాడి చేసిన రాకేష్ కిషోర్‌ని అరెస్ట్ చేయాలి

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ

**షాద్‌నగర్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయి మీద జరిగిన దాడి ఇది యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటామని, దళితుల అస్తిత్వం, ఆత్మగౌరవం మీద దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ని అరెస్ట్ చేసి చట్టప్రకారం శిక్షి ంచకపోవడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 1న హైదరాబాద్లో ప్రతిష్టాత్మకంగా లక్షలాది మందితో చేపట్టబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన మహార్యాలిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఇట్టి సమావేశానికి ఎమ్మెస్‌ఎఫ్ జిల్లా నాయకులు సురేష్ మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీదనే దాడి చేసిన దాడి సంఘటన దేశమంత దిగ్భ్రాంతికి గురిజేసిన దాడి చేసిన అడ్వకేట్‌ను అరెస్టు చేయకపోవడం, శిక్షి ంచకపోవడం దారుణమని తక్షణమే లాయర్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, డిల్లీ పోలీసులు రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే నిరసన ప్రదర్శన మహార్యాలీని నిర్వహిస్తున్నామని ఈ ర్యాలికి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి, డివిజన్లో ప్రతి మండల, గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్‌కి తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి బాలరాజ్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, ఎర్రోళ్ల సురేష్ మాదిగ ,నార్కుంట మహేందర్ మాదిగ, సందీప్ పవన్ అశ్విత్ నితీష్ హర్ష చరణ్ యశ్వంత్ చందు



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**మర్పల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** మర్పట్టి మండల పరిదిలోని జంషాద్‌పూర్ గ్రామానికి చెందిన మ్యాతారి అంతయ్యఆకస్మికంగా మరణించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి తన అనుచరులతో రూ5 వేలు అంత్యక్రియలకు పంపగా మాజి ఉప సర్పంచ్‌ప్రభుయాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు గాను రూ.5వేలను వారికి అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు దత్తు,కిష్టయ్య,సుభాస్,నర్సిలు,రాములు, సమ్మయ్య,నరేస్‌యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కనబడకుండా పోయిన వృద్ధురాలు

**మొయినాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** రెడ్డిపల్లికి చెందిన కోండకళ్ళు మంగమ్మ యొక్క తల్లి కనబడకుండా పోయిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేది 27.10.2025 నాడు మేడిపల్లి గ్రామానికి చెందిన కె.మంగమ్మ, భర్త, పాండు, తన తల్లి కనబటంలేదని ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాల ప్రకారం తేది 24.10.2025 ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో ఆమె తల్లి కావలి గండమ్మ (71) వృత్తి గృహిణి, బస్సులో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు, ఫిర్యాదుదారురాలు తెలిసిన వాళ్ళ తన తల్లి చిల్కూర్ బాలాజి టెంపుల్ వద్ద భిక్షాటన చేస్తూ కనబడిందని చెప్పగా, వెంటనే అక్కడికి వెళ్లి చూసినా ఆమె తల్లిని కనిపించలేదన్నారు. అప్పుడప్పుడు, ఎన్కెపల్లి, చేవెళ్ళ ప్రాంతాలకు డబ్బులు కోసం వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చేదని అలాగే ఆమె మానసికంగా పరిస్థితి సరిగ్గాలేదని, తెలిపారు, ఇంటి నుండి వెళ్లినప్పుడు ఆమె తల్లి అయిన గండమ్మ గోధుమ రంగు స్వెట్టర్ ధరించి ఉందని, తెల్లని జుట్టు, చామనఛాయ రంగు ఉంటుందని తెలుపగా ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు,



## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

షాబాద్, రేగడి దోస్వాడ పశు వైద్యులు స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డిలు

**షాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని షాబాద్, రేగడి దోస్వాడ పశు వైద్యులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డిలు రైతులకు సూచించారు. షాబాద్ మండలం పరిధిలోని ఊబగుంట, అంకుగూడ, షాబాద్, కేసారం, నాందార్ఖాన్పేట్ గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యులు మాట్లాడుతూ గాలికుంటు నివారణ టీకాలను ముందస్తుగా పశువులకు వేయించి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యాధి నిరోధక టీకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రేగడి దోస్వాడ గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి

# గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్

**షాద్‌నగర్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా రహమ్మత్ నగర్ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారి ఎన్నికల ప్రాచారం లో భాగంగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, అందాపురం నర్సింహా గౌడ్ పాల్గొనడం జరిగింది. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారిని భారీ మెజారిటీ తో గెలిపించే విదంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించడం జరిగింది. ప్రజలు బిజెపి కి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి మనం సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలను ప్రతి గడప గడప కు తీసుకెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలకు వివరంగా వివరించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజల దగ్గరికి ఓట్ల కోసం వస్తే ఇచ్చిన హామీల పట్ల కాంగ్రెస్ నాయకులను నిలదీసేవిదంగా ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి నాయకులు అత్తాపురం మహేందర్ రెడ్డి, వడ్ల అరవింద్ చారి, రణదీర్ గౌడ్, విజయ్ బాస్కర్ రెడ్డి, జగన్, మల్లేష్, ప్రభాకర్ చారి, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీ కాశీ జగద్గురు

**షాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** పట్టణంలో రాచప్ప ఎస్టేట్‌లో షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం సోదరుడు అగ్గనూర్ గౌరీ శంకర్ కుమారుడు అగ్గనూర్ రవితేజ వివాహ జరిగిన శుభ సందర్భంగా ఈ రోజు వారి స్వగృహంలో జగద్గురు డా. చంద్రశేఖర శివాచార్య మహా స్వాములు వారికి పాదపూజ నిర్వహించారు.

అనంతరం నూతన వధూ వరులను ఆశీర్వదించిన శ్రీకాశీ జగద్గురు డా. చంద్రశేఖర శివాచార్య మహాస్వాములు వారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశాల విశ్వం దంపతులు, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు అగ్గనూర్ బ్నస్వ ,రఘుమా రెడ్డి,కూచురి ప్రవీణ్, బ్నొజ్జ ముత్యాల్, యాదవ్,భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.



జగద్గురుతో నూతన దంపతులు

## అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి



కొడంగల్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

**కొడంగల్,అక్టోబరు 27, ప్రభాతవార్త :** అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని,అందులో భాగంగా అంగన్‌వాడీల స్వంత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు.సోమవారం పట్టణంలోని 12వ వార్డులో రూ.20లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ బలోపేతంతో పాటు చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుంద న్నారు.అంగన్‌వాడీ భవన నిర్మాణ పనుల్లో నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము,మాజీ మున్సిపల్ వైస్‌చైర్మేన్ ఉషారాణి,మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్,ఆసీఫ్‌కాన్,శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.